
# సత్యవాక్యం

# THE WORD OF TRUTH



## క్రైస్తవ మాసపత్రిక

AUGUST - 2004

# సత్యవాణి - క్రీస్తు సంఘము

## నిర్వహించు గొప్ప బైబిల్ లెక్చర్‌షిప్

2004 సెప్టెంబరు 21, 22, 23 తేదీలలో

స్థలం : అంబేద్కర్ భవన్, పాతబస్టాండుదగ్గర, కాకినాడ - 1.

ప్రసంగీకులు : Bro. Ken Yearwood, USA
Bro. Jack Thibodaux, USA
Bro. Paul Jones, USA
Bro. Joshua Gootam &
Bro. Ricky Gootam.

మరియు గొప్ప అనుభవజ్ఞులైన దైవసేవకులు దేవుని వర్తమానము నందించుదురు. ఈ కూటములకు అందరు ఆహ్వానితులే. దూరప్రాంతముల నుండి వచ్చు వారికి ఉచిత భోజన వసతి సౌకర్యములు కల్పించ బడును. మీరు వచ్చుటకు ఈ నాటి నుండియే సిద్ధపడండి.

వందనములతో

SATYA VANI
P.O.Box. 80
KAKINADA - 533 001.

బ్రదర్ జాషువా గూటం
ఫోన్ : 0884 - 2363722
2363697

# సత్యవాక్కు

# THE WORD OF TRUTH

P.O. Box-80, Kakinada, A.P. 533 001
Ph : 0884 - 2363722
Editor :
**Joshua Gootam**

*Pleading for Restoration of First Century Christianity*

సంపుటిక 25 | ఆగష్టు 2004 | సంచిక 1


## క్రీస్తు ఇచ్చిన పరిమితిగల ఆజ్ఞలు

(The Limited Commissions of Christ)

క్రైస్తవులని చెప్పుకొను వారిలో కొందరు అపవిత్రాత్మలను వెళ్ళగొట్టుటకును, ప్రతి విధమైన రోగమును, ప్రతివిధమైన వ్యాధిని అద్భుత రీతిగ స్వస్థపరచుటకును వారికి అధికారమున్నదని ఆరోపించుకొందురు. యేసుక్రీస్తు తన 12 మంది అపొస్తలుల కిచ్చిన ఈ ప్రత్యేక శక్తిని వారు కూడ కలిగి యున్నారని నిరూపించుటకు మత్తయి 10వ అధ్యాయమును చదివి వినిపించుదురు.

యేసుక్రీస్తు తన అపొస్తలులకు అద్భుతములు చేయుటకు శక్తిని ఇచ్చెను. ఈ సందర్భములో ఆయన తన శిష్యులకు రెండుమారులు పరిమితితో కూడిన ఆజ్ఞల నిచ్చెను. వాటిని మనము చదువుట ద్వారా ఈ అంశముపై ఎక్కువ సత్యమును తెలుసుకొనగలము. వాటిని గూర్చి మత్తయి 10వ అధ్యాయములోను, మార్కు 6:7-13లోను, లూకా 9:1-6లోను వ్రాయబడి యున్నది.

మత్తయి 10:1లో ఇట్లు వ్రాయబడెను: "ఆయన తన పండ్రెండు మంది శిష్యులను పిలిచి, అపవిత్రాత్మలను వెళ్ళగొట్టుటకును, ప్రతి విధమైన రోగమును, ప్రతి విధమైన వ్యాధిని స్వస్థ పరచుటకును, వారికి అధికార మిచ్చెను". ఈ అధికారము పిలువబడిన ఆ పండ్రెండు మందికే గాని మరెవరికి ఇయ్యబడలేదని దయచేసి గమనించవలెను.

యేసుక్రీస్తు ఈ ప్రత్యేక అధికారము ఎవరికి ఇచ్చెనో, అది ఎవరికి వర్తించెనో మనము అపార్థము చేసుకొనకుండునట్లు, పరిశుద్ధాత్ముడు, 2వ వచనములో ఆ పండ్రెండు మంది పేర్లను వ్రాయించెను. ఆ పండ్రెండు మంది అపొస్తలుల పేర్లు ఏమనగా, పేతురనబడిన సీమోను, ఇతని సహోదరుడగు అంద్రెయ, జెబెదయి కుమారుడగు యాకోబు, అతని సహోదరుడగు యోహాను, ఫిలిప్పు, బర్తొలొమయి, తోమా, సుంకరియైన మత్తయి, అల్ఫయి కుమారుడగు యాకోబు, తద్దయి యను మారు పేరు గల లెబ్బయి, కనానీయుడైన సీమోను, ఆయనను అప్పగించిన ఇస్కరియోతు యూదా.

5వ వచనములో "యేసు ఆ పండ్రెండు మందిని పంపుచువారిని చూచి, వారి కాజ్ఞాపించిన దేమనగా" - అని వ్రాయబడి యున్నది. గనుక ఆయన ఆజ్ఞాపించినది ఆ 12 మందినే గాని మరెవరిని కాదు. "మీరు అన్యజనుల దారి లోనికి వెళ్ళకుడి, సమరయుల యేపట్టణములో నైనను ప్రవేశింపకుడి, గాని ఇశ్రాయేలు వంశములో నశించిన గొర్రెల యొద్దకే (అనగా విశ్వాసములో దిగజారి పోయిన యూదుల యొద్దకే) వెళ్ళుడి" అని యేసు వారికి చెప్పెను. మొదటిగాఆ యాజ్ఞ 12 మందికే ఈయబడెను. వారు అన్యుల యొద్దకు అనగా యూదులు కాని వారి యొద్దకు గాని, సమరయుల పట్టణముల లోనికిగాని వెళ్ళకూడదు. వారు యూదుల యొద్దకే వెళ్ళవలెనని చెప్పుటలో ఈ ఆజ్ఞ పరిమితి గల ఆజ్ఞ అయినది.

వారు, అనగా ఆ 12 మంది అపొస్తలులు వెనుకాడుతున్న యూదుల దగ్గరకు వెళ్ళుచూ పరలోక రాజ్యము సమీపించి యున్నదని ప్రకటించవలెను. రోగులను స్వస్థపరచవలెను. చనిపోయిన వారిని లేపవలెను. కుష్టురోగులను శుద్ధులనుగా చేయవలెను. దయ్యములను వెళ్ళగొట్టవలెను. వారు ఉచితముగా పొందిరి గనుక ఉచితముగా ఇయ్యవలెనని యేసు నిన్ను నన్ను కాదుగాని ఆ 12 మందినే ఆజ్ఞాపించెను (10:8).

వారు అనగా ఆ 12 మంది వెళ్ళుచుండగా సంచులలో బంగారమైనను,

వెండినైనను, రాగినైనను - అంటే డబ్బు ఏమియు తీసికొనిపోరాదు. ప్రయాణము కొరకు జోలెనైనను రెండు అంగీలనైనను, చెప్పులనైనను, చేతికర్రనైనను సిద్ధపరచు కొనరాదు (10:10) అని యేసు వారి నాజ్ఞాపించెను.

ఈ ప్రత్యేక పరిమితి గల అధికార మును, ఆజ్ఞను యేసుక్రీస్తు తన సంఘము స్థాపించబడకముందు తన 12 మంది అపొస్తులులకు ఇచ్చెను. గాని ఈ అధికార మును తమదిగా చేసికొని రోగులను ఈనాడు అద్భుతరీతిగ స్వస్థపరచెదమని చెప్పుకొను వారనేకులున్నారు. ఈ అధునిక బోధకులు రోగులను స్వస్థపరచెదమని చెప్పుదురు గాని, అపొస్తులులవలె గాక వీరు డబ్బుతో ప్రయాణము చేయుదురు. ప్రయాణము చేయునప్పుడు పెద్ద పెద్ద బెడ్డింగులు, అధిక దుస్తులను వేసుకొని వెళ్ళుదురు, సరిగదా వారందరు సాధారణముగా కాళ్ళకు జోళ్ళు తొడుగుకొని వెళ్ళుదురు. అయితే తన అపొస్తులులు వాటిని సిద్ధము చేసికొన రాదని యేసు చెప్పెను గదా. అయితే నేటి అద్భుత వైద్యులు యేసు యొక్క ఆజ్ఞలు ఎందుకు మితిమీరుచున్నారు? నిజానికి యేసు ఆ యాజ్ఞలను మన కెవరికీ ఈయనే లేదు. వాటిని తన 12 గురు అపొస్తులులకే ఆయన ఇచ్చెను.

ఆ 12 మంది ఏ ప్టణములోనైనను, గ్రామములో నైనను ప్రవేశించినప్పుడు యోగ్యుడైన వానియింట బసచేయవలెను. ఆ యింట ప్రవేశించుచు వారికి శుభమని చెప్పవలెను. ఎవడైనను వారిని చేర్చుకొనక వారి మాటలు వినకుండిన యెడల ఆ యింటినైనను, పట్టణమునైనను విడుచు నప్పుడు వారి పాదధూళి వారు దులిపివేయ వలెను. వారు పాముల వలె వివేకులును, పావురములవలె నిష్కపటులై యుండ వలెను, మనుష్యులను గూర్చి వారు జాగ్రత్త పడవలెను. ఏలయనగా వారు అపొస్తులులను మహాసభల కప్పగించి, కొరడాలతో కొట్టింతురు. వారు అప్పగించ బడినప్పుడు ఏమి మాట్లాడుదుము? ఏమి చెప్పుదుము? అని చింతింప నవసరంలేదు. ఏలయనగా అది తండ్రియైన దేవుని ఆత్మ ద్వారా ఆ గడియలో వారి కనుగ్రహింప బడును (మత్త 10:11-20).

అట్టి ఆజ్ఞవారి కీయబడితే నేటి క్రైస్తవుడు "చదువుట యందును, హెచ్చరించుట యందును, బోధించుట యందును జాగ్రత్తగా ఉండవలెను" అని వాక్యము చెప్పుచున్నది (1 తిమో 4:13). దేవుని యెదుట యోగ్యునిగాను, సిగ్గుపడ నక్కరలేని పని వానిగ నుండుటకు సత్య వాక్యమును నేటి క్రైస్తవుడు ఎక్కువ పఠించవలెను (2 తిమో

2:15).

ఆ 12 మంది అపొస్తలులు ఒక పట్టణములో హింసింపబడినప్పుడు మరి యొక పట్టణమునకు పారిపోవలెను. వారు ప్రవేశించిన ప్రతి పట్టణమునకు యేసు క్రీస్తు వెళ్ళుటకు నిశ్చయించు కొనెను. గనుక ఆయా పట్టణ ములకు క్రీస్తు వెళ్ళు వరకు ఈ ప్రత్యేక అధికారము, ఆజ్ఞ నిలుచును (10:23). 11:1లో "యేసు తన పండ్రెండు మంది శిష్యులకు ఆజ్ఞాపించుట చాలించిన తరువాత వారి పట్టణములలో బోధించుటకును, ప్రకటించుటకును వెళ్ళి పోయెనని" మనము చూడగలము. యేసు ఆ 12 మంది శిష్యులను పిలిచి వారిని ఇద్దరిద్దరినిగా పంపెను అని మార్కు వ్రాసెను (మార్కు 6:7). మత్తయి మార్కులు వ్రాసిన దానినే లూకా కూడ 9:16లో వ్రాసెను.

12 మంది అపొస్తలులను పంపిన తరువాత ప్రభువు డెబ్బదిమంది యితరులను నియమించి తాను వెళ్ళబోవు ప్రతి ఊరికిని, ప్రతి చోటికిని తనకంటె ముందుగా ఇద్దరిద్దరిని పంపెను. వారికిచ్చిన పరిమితి గల ఆజ్ఞలను గూర్చి లూకా 10:1-20లో మీరు చూడగలరు.

ఈ డెబ్బదిమంది పనివారి కొరకు ప్రార్థించవలెను (10:2). వారు సంచినైనను, జోలెనైనను, చెప్పులనైనను తీసికొనిపోరాదు. త్రోవలో ఎవరిని కుశల మడుగరాదు. ఏ యింటనైనను ప్రవేశించునప్పుడు ఆ యింటికి సమాధానము కలుగుగాక అని చెప్పవలెను. వారు ఏ పట్టణములోనైన ప్రవేశించునప్పుడు వారు వారిని చేర్చుకొంటే వారి ముందర పెట్టినవి తినవలెను. అందులోనున్న రోగులను స్వస్థపరచవలెను. దేవుని రాజ్యము వారిదగ్గరకు వచ్చి యున్నదని చెప్పవలెను. వారు ఇంటింటికి తిరుగ కూడదు. ఏ పట్టణమైనను వారిని చేర్చుకొనకపోయిన యెడల వారి పాదధూళిని అక్కడ దులిపివేయుచు దేవుని రాజ్యము సమీపించి యున్నదని తెలుసుకొనుడని వారికి చెప్పవలెను (10:1-12).

యేసు ఆ డెబ్బది మందితో "మీ మాట వినువాడు నామాట వినును. మిమ్మును నిరాకరించువాడు నన్నును నిరాకరించును. నన్ను నిరాకరించువాడు నన్ను పంపినవానిని నిరాకరించుననెను" (10:6).

ఆ డెబ్బదిమంది వారి కీయబడిన పనిని నిర్వర్తించి సంతోషముతో తిరిగి వచ్చి – "ప్రభువా దయ్యములు కూడ నీ నామము వలన మాకు లోబడుచున్నవని చెప్పిరి" (10:17). పిమ్మట యేసువారికి మరికొంత

అధికారమును అనుగ్రహించెను. పాములను, తేళ్ళను త్రొక్కుటకును శత్రువు బలమంతటిమీదను వారికి అధికారము నిచ్చెను. అయినను దయ్యములు వారికి లోబడుచున్నవని సంతోషింపక వారి పేరులు పరలోకమందు వ్రాయబడి యున్నవని వారు సంతోషించ వలెను అని యేసు వారికి చెప్పెను (19:19, 20).

ఇంతవరకు మనము నేర్చుకొనిన సత్యములు నొకసారి జ్ఞప్తికి తెచ్చుకొందము :

1. మోషే కంటె ముందు జీవించిన వారికి దేవుడిచ్చిన ఆజ్ఞలు, ఆజ్ఞాపింపబడిన వారికే వర్తించెను గాని మరింకెవరికీ కాదు. అందువలన వారు చనిపోగా వారికి వర్తించిన ఆజ్ఞల ప్రభావము ఇక లేకపోయెను.

2. సీనాయి కొండమీద మోషే ద్వారా దేవుడిచ్చిన పది ఆజ్ఞలతో కూడిన ధర్మ శాస్త్రము కేవలము ఇశ్రాయేలీయులకే వర్తించెను కాని మరెవరికిని కాదు. అది క్రీస్తు సిలువకు అలంకార రీతిగా మేకులతో కొట్టివేయుట ద్వారా దాని ప్రభావము ఇక లేకపోయెను.

3. అట్లే బాప్తిస్మమిచ్చు యోహాను యొక్క ప్రబోధములు, అతడారంభించిన బాప్తిస్మము క్రీస్తు సిలువయొద్ద అంతమాయెను.

4. మత్తయి 10వ అధ్యాయములో యేసుక్రీస్తు తన 12మంది అపొస్తలుల కిచ్చిన అధికారము తాత్కాలికమైనది. వారు వెళ్ళిన పట్టణములలోనికి క్రీస్తు వారివెనుక వెళ్ళువరకు అది పరిమితి కలిగినదై యుండెను.

5. క్రీస్తు మరొక డెబ్బదిమంది శిష్యుల కిచ్చిన అటువంటి తాత్కాలిక అధికారము కూడ వారివెంట క్రీస్తు ఆయా పట్టణములలోనికి వెళ్ళగానే అది అంతమాయెను.

అందువలన ఇప్పుడు మనము చెప్పుకొనిన ఆజ్ఞలలో ఏ ఒక్కటియు కూడ క్రైస్తవులకు వర్తించదు. అయితే గోత్రకర్తల కాలమును, యూదుల ధర్మశాస్త్రమును, బాప్తిస్మమిచ్చు యోహాను చేసిన సేవను, క్రీస్తు తన శిష్యుల కిచ్చిన తాత్కాలిక అధికారమును గూర్చి బైబిలునందు చదువుట ద్వారా మనమెంతయో నేర్చుకొనగలము. వాటిని గూర్చి చదువుట మనకెంతయో మేలు. కాని మన విశ్వాసము కొరకు, ఆచరణకొరకు, విధేయతకొరకు యేసు క్రీస్తు సర్వమానవాళికి ఇచ్చిన ఆజ్ఞల ననుసరింపవలయును. రాబోవు సంచికలలో వాటిని గూర్చి నేర్చుకొందము.

- జాషువా గూటం

ఉపమానమాలిక :

# గోధుమలు గురుగులు

## (The Wheat and Tares)

## మత్తయి 13:24-30, 35-43.

యేసు ప్రభువు చెప్పిన మరియొక ఉపమానము మత్తయి 13:24-30లో మనకు కనబడుచున్నది. "పరలోక రాజ్యము తన పొలములో మంచి విత్తనము విత్తిన యొక మనుష్యుని పోలియున్నది. మనుష్యులు నిద్రించుచుండగా, అతని శత్రువు వచ్చి గోధుమల మధ్యను గురుగులు విత్తిపోయెను. మొలకలు పెరిగి గింజ పట్టినప్పుడు గురుగులు కూడ అగపడెను. అప్పుడు ఇంటి యజమానుని దాసులు అతని యొద్దకు వచ్చి అయ్యా నీవు నీపొలములో మంచి విత్తనము విత్తితివి గదా, అందులో గురుగులెక్కడ నుండి వచ్చినవని అడిగిరి. ఇది శత్రువు చేసిన పని అని అతడు వారితో చెప్పగా, ఆ దాసులు మేము వెళ్లి వాటిని పెరికి కూర్చుట నీ కిష్టమా? అని అతనిని అడిగిరి. అందుకతడు వద్దు; గురుగులను పెరుకుచుండగా, వాటితో కూడ ఒకవేళ గోధుమలను పెళ్లగింతురు. కోత కాలము వరకు రెంటినికలిసి యెదుగ నియ్యుడి; కోత కాలమందు గురుగులను ముందుగా కూర్చి వాటిని కాల్చి వేయుటకు కట్టలు కట్టి, గోధుమలను నా కొట్టులో చేర్చి పెట్టుడని కోతగాండ్రతో చెప్పుదుననెను".

యేసు శిష్యులు ఆయన యొద్దకు వచ్చి "పొలము లోని గురుగులను గూర్చిన ఉపమాన భావము మాకు తెలియజెప్పుమనిరి. అందుకాయన ఇట్లనెను: మంచి విత్తనము విత్తువాడు మనుష్య కుమారుడు; పొలము లోకము; మంచి విత్తనములు రాజ్య సంబంధులు, గురుగులు దుష్టుని సంబంధులు, వాటిని విత్తిన శత్రువు అపవాది; కోత యుగ సమాప్తి; కోతకోయువారు దేవ దూతలు. గురుగులు ఏలాగు కూర్చబడి అగ్నిలో కాల్చి వేయబడునో అలాగే యుగ సమాప్తి యందు జరుగును. మనుష్య కుమారుడు తన దూతలను పంపును; వారాయన రాజ్యములో నుండి ఆటంకములను సకలమైన వాటిని దుర్నీతి పరులను సమకూర్చి అగ్ని గుండములో పడవేయుదురు. అక్కడ ఏడ్పును పండ్లు కొరుకుటయు ఉండును. అప్పుడు నీతి మంతులు తమ తండ్రి రాజ్యములో సూర్యుని వలె తేజరిల్లుదురు. చెవులు గలవాడు వినును గాక" (మత్తయి 13:36-43).

గోధుమలు గురుగుల ఉపమానము

యొక్క భావాన్ని యేసు ప్రభువే చెప్పారు; గనుక దాని భావాన్ని గూర్చి మనం తడబడ నవసరం లేదు.

పరలోక రాజ్యము తన పొలములో మంచి విత్తనము విత్తిన యొక మనుష్యుని పోలి యున్నది. పరలోక రాజ్యమనగా సంఘము అని యిదివరకే మనం తెలిసికొని యున్నాము. మంచి విత్తనము విత్తువాడు మనుష్య కుమారుడని యేసు ప్రభువు చెప్పారు. యేసు ప్రభువు తనను గూర్చి తాను మనుష్య కుమారుడనని చెప్పుకొనే వాడే. యేసు ప్రభువు ఎల్లప్పుడు మంచి విత్తనములను మాత్రమే విత్తువాడు. ఏల యనగా ."శ్రేష్ఠమైన ప్రతి యీవియు సంపూర్ణమైన ప్రతి వరమును పరసంబంధ మైనదై జ్యోతిర్మయుడగు తండ్రి యొద్ద నుండి వచ్చును" అని భక్తుడైన యాకోబు చెప్పుచున్నాడు (యాకో1:17). పొలము లోకము. మీరు సర్వలోకమునకు వెళ్లి సర్వసృష్టికి సువార్త ప్రకటించుడని యేసు ప్రభువు చెప్పారు (మార్కు 16:15). ఈ లోకమందున్న సమస్త జనులు, సమస్త జనాంగములు మంచి విత్తనమైన క్రీస్తు సువార్తను విని విధేయత చూపవలసి యున్నది. ప్రతి వానిని రక్షించడానికి యేసు ప్రభువు ప్రతి మనుష్యుని కొరకు మరణము నునుభవించెను (హెబ్రీ 2:9). "ఆయనే మన పాపములకు శాంతి కరమై యున్నాడు; మన పాపములకు మాత్రమే కాదు. సర్వలోక మునకు శాంతికరమై యున్నాడు" (1 యోహాను 2:2).

మంచి విత్తనములు రాజ్య సంబంధులు, ఇంకో మాటలో వారు మంచి విత్తనము యొక్క ఫలములు. "ఆయన తాను సృష్టించిన వాటిలో మనము ప్రధమ ఫలముగా ఉండునట్లు సత్యవాక్యము వలన మనలను తన సంకల్ప ప్రకారము కనెను" అని యాకోబు చెప్పుచున్నాడు (యాకోబు 1:18). "మీరు క్షయ బీజము నుండికాక, శాశ్వతమగు జీవము గల దేవుని వాక్యమూలముగా అక్షయబీజము నుండి పుట్టింపబడినవారని" పేతురు చెప్పుచున్నాడు (1 పేతురు 1:23).

అయితే విచారకరమైన సంగతి యేమంటే, యేసుకు ఒక శత్రువున్నాడు! మనుష్యులు నిద్రించుచుండగా, ఆయన శత్రువు వచ్చి మంచి విత్తనములు మధ్య గురుగులను విత్తిపోయాడు. యేసుకున్న శత్రువు అపవాది. అతడు తన పని గావించి పోయాడు, ఫలితం కొరకు కనిపెట్టడం మొదలు పెట్టాడు. గురుగుల వంటి విత్తనాలు పెరిగి ఫలించడానికి కొంత సమయం పడతాది. అపవాది సంబంధమైన లక్షణములు ఒక్కసారే మనుష్యునిలో

కనబడవు. అవి క్రమంగా పెరుగుచు చివరకు మానవుని జీవితంలో దుష్ఫలము లౌతాయి. మానవుని జీవితం ఆదిలో చాల మట్టుకు గోధుమల వంటి మంచి జీవితమే. అయితే ఆ మంచి జీవితంలో పెరిగిన గురుగులను గుర్తించడానికి సమయం పడుతుంది. వాటిని గుర్తించేలోగా గోధుమలతో కలిసి గురుగులు సమానంగా పెరిగి పోయినవి.

గురుగులు అంటే ఇంకొక రకమైన గోధుమలు కాద ు గాని కల్తీ విత్తనాలు, నిస్సారమైన విత్తనాలు. సంఘములోను, సంఘనకు వెలుపల యున్న అసత్యం సంగతి అట్లే; దానిలో కొంచెము మాత్రం సత్యముంటాది. మనస్సాక్షిని కొంత మట్టుకు కదిలించే సత్యముంటాది. మిగతా దంతా అసత్యమే. ఈ విధంగా అసత్యము సత్యముతో మిళితమై పోవుట వలన అది మారణాఘాతంవలె పని చేయు చున్నది. తాము అపొస్తలులు కాకయే అపొస్తలులమని చెప్పుకొనుచు తమ స్వంత సిద్ధాంతములను ప్రవేశ పెట్టుచున్న వారనేకులు నేడు మన మధ్య ఉన్నారు. "అట్టివారు క్రీస్తు యొక్క అపొస్తలుల వేషము ధరించుకొను వారై యుండి, దొంగ అపొస్తలులును మోస గాండ్రగు పనివారునై యున్నారు.....సాతాను పరిచారకులును నీతి పరిచారకుల వేషము ధరించుకొనుట గొప్ప సంగతి కాదు, వారి క్రియన చొప్పున వారికంతము కలుగునని" అపో.పౌలు చెప్పుచున్నాడు (2కొరి 11:13-15).

పొలములో మొలకలు పెరిగి గింజ పుట్టినప్పుడు గురుగులు కూడ అగపడెను. మంచిదేదో చెడ్డదేదో వాటి గింజలవలన బయట పడెను. "మంచి చెట్టు కాని ఫలములు ఫలింపనేరదు; పనికిమాలిన చెట్టు మంచి ఫలములు ఫలింపనేరదు. కాబట్టి మీరు వారి ఫలములు వలన వారిని తెలిసికొందురని" యేసు ప్రభువు బోధించాడు (మత్తయి 7:15-20).

గురుగులు అపవాది సంబంధులు. ఈ లోకంలో రెండే రెండు తరగతుల ప్రజలు న్నారు. క్రీస్తు సంబంధులు, అపవాది సంబంధులు. గురుగులు బయటపడగా యిది శత్రువు చేసిన పనియని యజమాని చెప్పాడు. ఈ లోకంలో యున్న కీడంతటికీ, దుర్మార్గత అంతటికీ, పాపమున కంతటికీ ఆధారము ఒక్కడే, అపవాది. అతడు ఆది నుండి నరహంతకుడై యుండి సత్యమందు నిలిచిన వాడుకాడు (యోహాను 8:44). క్రైస్తవ్యములో ప్రబలి యున్న వివిధ అసత్య సిద్ధాంతాలకు, విభజనలకు కారకుడు అతడే.

కోత యుగసమాప్తి . యుగసమాప్తిలో

ప్రతివాడు తీర్పరి యెదుట నిలబడ వలసినదే. దుర్నీతివరులు, సంశయములో ఆటంకములు కలుగజేసినవారు అగ్ని గుండములో పడ వేయబడుదురు. అప్పుడు నీతిమంతులు తమ తండ్రి రాజ్యములో సూర్యునివలె తేజరిల్లుదురు. నీవు దేవుని రాజ్యసంబధివా? లేక అపవాది సంబంధివా?

- జాషువా గూటం

# పరిశుద్ధాత్ముని వ్యక్తిత్వము

(The Person of the Holy Spirit)

పరిశుద్ధాత్ముని గూర్చి మనం తెలిసి కొనగోరినపుడు పరిశుద్ధాత్ముని వ్యక్తిత్వాన్ని గూర్చి బైబిలు యేమి చెప్పుచున్నదో పూర్తిగా తెలిసికొనుట అత్యవసరం. 'వ్యక్తిత్వం' అంటే ఆయన లక్షణాలు, ఆయన తత్వం అని నా భావం. నిత్య దేవునిలో (Eternal Elohim) పరిశుద్ధాత్ముడు ఒక వ్యక్తియై యున్నారు. హెబ్రీ భాషలో 'దేవుడు' అనుపదము బహుళత్వాన్ని సూచించును. అది ఆదికాండము 1:1లో వినియోగించబడెను. ఈ దేవుడు భూమ్యాకాశములను సృజించెను. మన స్వరూపమందు మనపోలిక చొప్పున నరులను చేయుదమని దేవుడు అన్నపుడు, నేలమంటితో నరుని సృజించిన నిత్య 'మనం'లో పరిశుద్ధాత్ముడు కూడ ఒక వ్యక్తియై భాగమై యున్నారు.

దేవత్వము (Godhead) అను పదము బైబిలులో మూడుసార్లు వినియోగించ బడింది. అపొ.కా. 17:29లో వినియోగించబడిన దేవత్వము అను పదము దేవుని తత్వము, దేవుడు లేదా దైవాన్ని వర్ణించుటకుగాను వినియోగింపబడింది. 'Theiotes' అనుపదమును అనువదించుటలో 'దేవత్వము' అనుపదము రోమా 1:20లోను, కొలస్స 2:9లోను వాడబడినది. ఈ మాట దేవుని యొక్క తత్వాన్ని, లక్షణాలను, గుణగణాలను వర్ణించుటకు పయోగపడినది. బహుళత్వమే దేవుని యొక్క తత్వము. దీనిని బట్టి విద్యావేత్తలు పండితులు శతాబ్ధముల తరబడి గజిబిజి అయ్యారు. దాన్ని మనం కూడ పూర్తిగా గ్రహించు కొన్నామనడానికి వీలు లేదు. దేవున్ని తత్వాన్ని పూర్తిగా గ్రహించు కొనాలంటే ఒకడు దేవుడైతేనే గ్రహించుకో గలడు !!

దేవత్వములో ముగ్గురు వ్యక్తులను

(తరువాయి 12వ పేజిలో) →

# సత్యవాణి -

# నిర్వహించు గా

## A GREAT BIBLE LEC

తేదీలు : 2004 సె

ప్రతిరోజు

మధ్యాహ్న

స్థలం : అంబేద్కర్

ప్రసంగీకులు : Bro. Ken

Bro. Jacl

Bro. Pau

Bro. Josl

Bro. Ricl

దూరప్రాంతముల నుండి వచ్చువారికి ఉచిత భోజనం

చేయించు కొనండి. తప్పక విచ్చేయండి. వివరము

SATYA VANI
P.O.Box. 80
KAKINADA - 533 001.

# ్త సంఘము

# బైబిల్ లెక్చర్‌షిప్

## RESHIP at KAKINADA

21, 22, 23 తేదీలలో

ం : 10 గంటలకు

ంటలకు, సాయంత్రం : 6:30 గంటలకు

**పాత బస్‌స్టాండు దగ్గర, కాకినాడ - 1.**

od, USA

aux, USA

USA

tam &

m.

ప్పించబడును, మీ పేరును ఈ నాటి నుండియే నమోదు

వ చిరునామాను సంప్రదించండి లేదా ఫోన్ చేయండి.

వందనములతో
బ్రదర్ జాషువా గూటం
ఫోన్ : 0884 - 2363722
- 2363697

బైబిలు మనకు బయలు పరచుచున్నది. దేవునిలో మూడు వ్యక్తిత్వాలు మనకు కనబడుచున్నవి. అంటే ఒకే వ్యక్తిలో యున్న మూడు తత్వములని మన ఉద్దేశం కాదు. దేవత్వము తత్వంలో, గుణంలో ఒక్కటే అయ్యున్నది. గాని దేవత్వము ముప్విధ ములైన మూర్తులవలె పనిచేయును. "ప్రభువైన యేసుక్రీస్తు కృపయు దేవుని ప్రేమయు పరిశుద్ధాత్మ సహవాసమును మీకందరికిని తోడై యుండును గాక" యని అపొ.పౌలు వ్రాసాడు (2 కొరింధీ 13:14). దేవత్వములోని ఈ వ్యక్తిత్వాలు యేసు ప్రభువు బాప్తిస్మము పొందినపుడు మరి విశేషంగా కనబడును (మత్త 3:1-6, 17). కుమారుడైన యేసు భూమి మీద బాప్తిస్మము పొందెను. పరిశుద్ధాత్ముడు పావు రమువలె ఆయన మీద దిగెను. గాని తండ్రియైతే ఆకాశము నుండి మాట్లాడెను. దేవుడొక్కడే యని లేఖనములు బోధించు చున్నను, ఆ ఒక్కడే దేవుడు మూడు స్థానములలో యుండగలిగెను. (ద్వితీ 4:35, 6:4-5; యెష 43:10, 11; 46:8-11). స్తెఫను పరిశుద్ధాతో నిండు కొనినవాడై కుమారుడైన దేవుడు తండ్రి యైన దేవుని కుడి పార్శ్వమున నిలిచి యుండుట చూచెను (అపొ.కా. 7:55-56). దేవత్వ ములో యున్న ఈ ప్రత్యేకతలను సూచించు అనేక లేఖన భాగములు కలవు. (మత్త 12:28, 32; యోహాను 11:41; 15:26; 20:17; 1 తిమొా 2:5 లను చూడుము). నిత్య దేవునిలో పరిశుద్ధాత్ముడు ప్రత్యేక మూర్తియై యున్నారు. ఆయన ప్రత్యేకతను దిగువ రీతులలో మనం గుర్తిం చగలము :

## లింగ గుర్తింపు

(Identity by gender)

పరిశుద్ధాత్ముడు వ్యక్తిత్వము లేని శక్తి (అది యిది) కాదు. దేవత్వమునకు స్త్రీలింగమని పుంలింగమనేది లేకపోయి నను, తండ్రి కుమారులను వర్ణించుట కుపయోగించిన పుంలింగమే పరిశుద్ధా త్మునికిని వాడబడెను. ఆయన సమస్త మును మీకు బోధించును, ఆయన నన్ను గూర్చి సాక్ష్యమిచ్చును, "అయితే ఆయన అనగా సత్యస్వరూపియైన ఆత్మ వచ్చి నప్పుడు మిమ్మును సర్వసత్యములోనికి నడిపించును" అని యేసు చెప్పెను (యోహాను 14:26; 15:26; 16:13). ఆత్మను గూర్చి చెబుతు పౌలు ఆయన "హృదయములను పరిశోధించువాడని" "పరిశుద్ధుల కొరకు విజ్ఞాపన చేయు చున్నాడని" పలికెను (రోమా 8:27). అంతి యొకయలో "పరిశుద్ధాత్మ నేను బర్నబాను, సౌలును పిలిచిన పనికొరకు వారిని నాకు

ప్రత్యేక పరచుడని వారితో చెప్పెను (అపొ.కా. 13:2). అందువలన వ్యక్తిత్వము లేని శక్తియని మనం పరిశుద్ధాత్మను గూర్చి తలంచరాదు. ఆయన ఆకాశములో సంచరించు మర్మయుక్తమైన ఒక శక్తి యని గాని, వ్యక్తిత్వము లేని ఆత్మయనిగాని మనం తలంచరాదు.

## నిత్యలక్షణములనుబట్టి గుర్తింపు

(Identity by Eternal Attributes)

అపొ.కా. 5:3లో అననీయ సప్పీరా అను దంపతులు పరిశుద్ధాత్మునితో అబద్ధ మాడిరి. అయితే తరువాత వచనంలో వారు దేవునితోనే అబద్ధ మాడిరని చెప్పబడినది. పరిశుద్ధాత్ముడు దేవుడై యున్నారు (ఆది.కా. 1:1, 26). ఈ భౌతిక ప్రపంచము సృష్టింపబడక ముందునుండే యున్న నిత్యదేవత్వమై యున్నారు (యోబు 26:13; హెబ్రీ 9:14). తండ్రి కుమారుల కంటే ఆయన తక్కువై యున్న దేవుడు కారు. తండ్రియైన దేవునికి కుమారుడైన దేవునికి ఏయే లక్షణాలు మనం ఆపాదిస్తామో, అవన్నీ పరిశుద్ధాత్మ దేవునికి వర్తించును (లూకా 3:8; రోమా 8:26, 27; 1కొరి 2:10-13 చూడుము).

ఆత్మ అన్ని విషయములను శోధించును గనుక ఆయన సర్వజ్ఞానియై యున్నారు (1 కొరింధీ 2:10). ఆయన సన్నిధి నుండి ఎక్కడికీ పోలేము గనుక ఆయన సర్వవ్యాపి, సర్వాంతర్యామియై యున్నారు (కీర్తన 139:7-10). తండ్రి కుమారుల సహవాసముతో యున్నట్లు ఆత్మను గూర్చి చెప్పబడినది (మత్తయి 3:13-17; 28:19-20; 2 కొరింధీ 13:14). ఈ రీతిగా ఆత్మ తండ్రియైన దేవునితోను, కుమారుడైన దేవునితోను ఏకమై వారికున్న నిత్య లక్షణములనే కలిగి యున్నాడు.

## దైవిక వ్యక్తిత్వ గుర్తింపు

(Identity by divine Personality)

నిత్యదైవిక వ్యక్తి గనుక పరిశుద్ధాత్ముడు దు:ఖపరచబడును. "దేవుని పరిశుద్ధాత్మను దు:ఖపరచకుడి" (ఎఫెసీ 4:30). ఇశ్రీయేలీయులు "తిరుగుబాటు చేసి ఆయన పరిశుద్ధాత్మను దు:ఖింప జేయగా ఆయన వారికి విరోధి ఆయెను" (యెషయా 63:10). ఆయనతో అబద్ధ మాడ వచ్చును (అపొ.కా. 5:3). ఆయనను ఎదిరింప వచ్చును (అపొ.కా. 7:51; 1థెస్స 5:19), ఆత్మను తిరస్కరించ వచ్చును (హెబ్రీ 9:29). పరిశుద్ధాత్మను దూషింప వచ్చును, వ్యతిరేకముగా పాపము చేయ వచ్చును. "సమస్త పాపములును మనుష్యులు చేయు దూషణలన్నియు వారికి క్షమింపబడ

వచ్చును గాని పరిశుద్ధాత్మ విషయము దూషణ జేయువాడెప్పుడును క్షమాపణ పొందక నిత్యము పాపము చేయువాడై యుండును" (మార్కు 3:28-29). మనుష్యుని పాపమును ఎరిగిన వ్యక్తికి ఈ సంగతులన్నియు చేయబడును. పరిశుద్ధాత్ముడు వ్యక్తిత్వము లేనివాడైతే ఆయనకు వ్యతిరేకముగా మనుష్యులు చేయు సంగతులకు స్పందన యుండక పోవును. పరిశుద్ధాత్ముడు భావపూరితమైన వ్యక్తి (A being with Emotions). అందువలన మానవుని పాపమును బట్టి దు:ఖించును.

### మానవునితో గల సంబంధమును బట్టి గుర్తింపు

### (Identity by relationship to man)

ఆదిమ శిష్యులు ఆత్మవలన ఆదరణ పొంది నడుచుకొనిరి (అపో.కా. 9:31). అది ఆత్మయొక్క తత్వాన్ని మనకు వర్ణించు చున్నది. ఆత్మ యొక్క తత్వము మానవునికి సన్నిహితముగా యున్నది. మానవునిలో నివసించు ఆత్మయని లేఖనములలో అందుకే చెప్పబడినది. క్రైస్తవులు ప్రార్ధన చేయునప్పుడు ఆయన మనకు సహాయం చేయును. "అటువలె ఆత్మయు మన బలహీనతలను చూచి సహాయము చేయు చున్నాడు. ఏలయనగా మనము యుకముగా ఏలాగు ప్రార్ధన చేయవలెనో మనకు తెలియదు గాని ఉచ్చరింప శక్యము కాని మూలుగులతో ఆ ఆత్మతానే మన పక్షముగా విజ్ఞాపనము చేయు చున్నాడు" (రోమా 8:26). అపొస్తలులు దైవావేశము కలిగినవారై యుండుటలో పరిశుద్ధాత్ముడు వారితో యుండెను (యోహాను 14:26; 16:13). ఆత్మ యొక్క వ్యక్తిగత తత్వము ఇందులో మనకు గోచర మగు చున్నది. మనము పరిశుద్ధాత్ముని కాలములో యున్నాము. ఈ యుగాంతము వరకు ఆయన సంఘ ములో పనిచేయుచు యుండును.

### వివేక లక్షణములను బట్టి గుర్తింపు

### (Identity by Intellectual Characteristics)

పరిశుద్ధాత్ముడు దేవుని సంగతుల నెరుగును. "దేవుని సంగతులు దేవుని ఆత్మకే గాని మరి ఎవనికిని తెలియవు" (1కొరింధి 2:11). ఆయనకొక మనస్సున్నది: "హృదయములను పరిశోధించువాడు ఆత్మ యొక్క మనస్సు ఏదో ఎరుగును; ఏలయనగా దేవుని చిత్తప్రకారము ఆయన పరిశుద్ధుల కొరకు విజ్ఞాపనము చేయు చున్నాడు" (రోమా 8:27). ఆయనకు నిర్ణయించే స్వేచ్ఛ యున్నది. సంఘములో యున్నవారి మధ్య అద్భుత వరములను ఆయన పంచి యిచ్చారు (1 కొరింథీ 12:11). ఆయనకు

పరిశోధించే శక్తి (1 కొరింధీ 2:11), ప్రేమించే శక్తి (రోమా 15:30). మరియు సాక్ష్యమిచ్చే శక్తి యున్నది (యోహాను 15:26). ఈ లక్షణములన్నీ ఆత్మ యొక్క వివేక లక్షణములను మనకు తెలియ జేయుచున్నవి.

### ఆయన పని వలన గుర్తింపు

(Identity by work)

పరిశుద్ధాత్మునికొక ప్రత్యేక పని యున్నది. ఆయన పని యొక్క ప్రత్యేకతను బట్టి దేవత్వములో ఆయన ప్రత్యేక మూర్తి యని తెలియ బడుచున్నది. సృష్టింపబడిన లోకంలో క్రమాన్ని అమలు పర్చడం ఆత్మ యొక్క ప్రత్యేక పనియై యున్నది (ఆది.కా. 1:2). మనుష్యులను ఆత్మావేశపూర్ణులుగ జేసి వాక్యమును బోధించుటకును, లిఖింప జేయుటకును పరిశుద్ధాత్మని యొక్క ప్రత్యేక పనియై యుండెను (1 కొరింధీ 2:10-13; 2తిమో 3:16-17; 2పేతురు 1:20-21). యేసు ప్రభువు యొక్క పరిచర్యలో పరిశుద్ధాత్ముడు ఆయన ద్వారా కూడ పనిచేసెను (మత్త 4:1; 12:28; లూకా 4:14, 18, 21; యోహాను 3:34). అపొస్తలులను సర్వసత్యము లోనికి నడిపించుట ఆత్మ యొక్క ప్రత్యేక పనియై యుండెను (యోహాను 14:21; 16:14). అద్భుత వరములు ద్వారా ఆదిమ సంఘములో పరిశుద్ధాత్ముడు మొదటి శతాబ్దములో పనిచేసెను (అపొ.కా. 8:18; 1 కొరింధీ 12-14; హెబ్రీ 2:4). అట్టి పని వలన దైవత్వములో పరిశుద్ధాత్మని యొక్క ప్రత్యేకత విశదమగుచున్నది. పరిశుద్ధాత్మని పని యంతటిలోను యేసును మహిమ పర్చుటయే ముఖ్యఉద్దేశమై యుండెను. ఆయనను గూర్చి చెబుతూ యేసు "ఆయన నావాటిలోనివి తీసికొని మీకు తెలియ జేయును గనుక నన్ను మహిమ పరచును అని చెప్పెను

✍ - రోజర్ డిక్సన్

క్రీస్తు సంఘములు సమర్పించుచున్న **'సత్యవాణి'** టి.వి. కార్యక్రమములను ప్రతి మంగళవారం ఉదయం 6:30 గం॥లకు **మా టి.వి.** లోను మరియు ప్రతి శనివారం ఉదయం 6:30 గం॥లకు **తేజ** ఛానల్‌లోను చూడండి.

# పాపముతో బంధుత్వము

## (Affinity with Sin)

"తనకు ఐశ్వర్యమును ఘనతయు అధికముగా కలిగిన తరువాత యెహోషాపాతు అహాబుతో వియ్యమంది కొన్ని సంవత్సరములు గతించిన మీదట షోమ్రోనులో నుండు అహాబు నొద్దకు పోయెను" (2 దినవృ 18:1). అహాబు ఇశ్రాయేలులో 7వ రాజు. ఇశ్రాయేలును పాలించిన అతి దుష్టపాలకుడు. యెజెబెలు వలన ప్రోత్సహింపబడిన వాడై ఇశ్రాయేలీయులను పాపపు కూపములోనికి నడిపించెను. కర్మెలు పర్వతము దగ్గర సంభవించిన పోరాటము సయితము విగ్రహారాధన యొక్క వ్రేళ్లను పెకలించక పోయెను. "అహాబు తన పూర్వికులైన ఇశ్రాయేలు రాజులందరి కంటె ఎక్కువగా పాపము చేసి ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవాకు కోపము పుట్టించెను" అని దైవ రికార్డు అతని గూర్చి చెప్పుచున్నది (1 రాజులు 16:33).

యెహోషాపాతు యూదాను పాలించిన రాజులలో నాల్గవ వాడు. అతడు యూదా పాలకులలో బహునీతిమంతుడు. అతడు దేవుని వెదకి ఆయన కట్టడల చొప్పున నడచిన వాడు. అతడు పెద్దలను, అధిపతులను, యాజకులను ఏర్పరచి, యెహోవా ధర్మశాస్త్ర గ్రంధమును యూదా వారి మధ్యను ప్రకటన చేయుటకు వారిని పంపెను (2 దినవృ 17:7-9). అయితే అతడు అహాబుతో వియ్యమంది గొప్ప పొరబాటు చేసెను. యెహోషాపాతు తన కుమారుడైన యెహోరామును అహాబు యెజెబెలు కుమార్తెయగు అతల్యాకు యిచ్చి పెండ్లి చేసి ఆ బంధుత్వమునకు ముద్ర వేసెను. యిది మన ఊహకు విపరీతముగా యుండ వచ్చును గాని గొప్ప నీతిపరుడైన రాజు యొక్క కుమారుడు మానవ జాతి అంతటిలోను దుర్మార్గులగు దంపతుల కుమార్తెలను వివాహమాడెను. అహాబుతో వియ్యమంది నందున యెహోషాపాతుకు కలిగిన విషాద పరిణామములను గమనించుము.

### యుద్ధమునకు ప్రతిజ్ఞ

గొప్ప ఆడంబరముగా విందు నారగించిన తరువాత అహాబుతో కలిసి సిరియా దేశముపై దండెత్తుటకు యెహోషాపాతు సందేహించనేలేదు. తత్ఫలితముగా ప్రాణము కోల్పోయేటంత ప్రమాదమతనికి సంభవించెను. శత్రువులతని చుట్టుముట్టినప్పుడు "యెహోషాపాతు మొర్రపెట్టి

నందున యెహోవా అతనికి సహాయము చేసెను, దేవుడు అతని యొద్ద నుండి వారు తొలగి పోవునట్లు చేసెను" (2 దినవృ 18:31). దేవుడు కల్పించుకొనినందువలననే యెహోషాపాతు అకాల మరణము నుండి తప్పించుకొనెను. సొదొమ యొక్క అగ్ని గంధకము నుండి దేవుని కృప లోతును రక్షించెను. అదే రీతిగా దేవుని యొక్క కృప సిరియా దేశపు ఖడ్గము నుండి యెహోషాపాతును రక్షించెను.

పాపముతో బంధుత్వము ఎప్పుడు యుద్ధమునకే నడిపించును. అది హృదయములో యుద్ధమును రేకెత్తించును. "అది నిమ్మళింపనేరదు. దాని జలములు బురదను మైలను పైకి వేయును. దుష్టులకు నెమ్మది యుండదు" (యెషయా 57:20). అది గృహములో యుద్ధమును రేకెత్తించును. "యెహోవా యిల్లు కట్టని యెడల దాని కట్టించువారి ప్రయాసము వ్యర్థమే (కీర్తన 127:1). అది సంఘములో యుద్ధమును సిద్ధపరచును. ఏలయనగా వారిలో అసూయను, కలహమును, భేదమును కల్పించును (1 కొరింధీ 3:3). అది జనాంగముల మధ్య యుద్ధమునకు మూలము. దావీదు యిట్లు ప్రార్థించాడు : "యెహోవా దుష్టుల చేతిలో నుండి నన్ను విడిపింపుము. బలత్కారము చేయువారి చేతిలో పడకుండ నన్ను కాపాడుము. వారు తమ హృదయములలో అపాయకరమైన యోచనలు చేయుదురు. వారు నిత్యము యుద్ధము రేపజూచుచుందురు" (కీర్తన 140:1-2).

## దేవుని గాక అబద్ధ ప్రవక్తల నాలకించాడు

యుద్ధమును గూర్చి పెద్దగా ఆలోచించ కుండగానే యెహోషాపాతు అహాబుతో కలిసి యుద్ధము చేయుటకు అంగీకరించాడు. దీనిని గూర్చిన అతని భయాన్ని పోగొట్టుట కొరకు నాలుగు వందల అబద్ధ ప్రవక్తల ద్వారా అహాబు సిరియాపై యుద్ధమును ప్రోత్సహించాడు. వారితో అసంతృప్తి పొందినవాడై యెహోషాపాతు, "మనము అడిగి విచారణ చేయుటకై వీరు తప్ప యెహోవా ప్రవక్తలలో ఒకడైనను ఇచ్చట లేడా?" యని అడిగెను (2 దినవృ 18:6). అందువలన అయిష్టత తోనే అహాబు మీకాయా అను ప్రవక్తను పిలిపించెను. సిరియాపై యుద్ధము చేసిన యెడల అహాబు మరణించునని, ఇశ్రాయేలు అపజయం పాలగునని అతడు ప్రవచిం చెను. దేవుని వాక్యాన్ని నిరాకరిస్తు యెహోషాపాతు అబద్ధ ఆత్మను నమ్మి, దేవుని యొక్క ఆగ్రహమునకు పాత్రుడాయెను.

అతని కుటుంబము యూదా వారు

కూడ ఘోర బాధనొందిరి.

యెహోషాపాతు మరణానంతరము రాజదండము యెహోరాము చేతికి చేరెను. అతని భార్యయగు అతల్యా వలన అతని దుష్టత్వము పరాకాష్టకు చేరెనని ఆత్మా వేశ లేఖకులు చెప్పుచున్నారు. అతడు తన ఆరుగురు సోదరులను, అనేక రాకుమారులను చంపుట ద్వారా తన యేలుబడిని ప్రారంభించెను. అతడు యూదా రాజ్యమునంతటిని విగ్రహారాధనతో నింపెను. జారత్వము జరిగించుటకు ప్రజలను బలవంత పెట్టెను.

దేవుని తీర్పు యూదా దేశమునకు శ్రమలు కలుగజేసెను. యెహోరాముకు అతని కుమారులలో అహజ్యా తప్ప అందరికి మరణము సంభవించెను. యెహోరాము మరణానంతరము అహజ్యా యేలుబడి నారంభించి తనతండ్రి యొక్క దుష్టత్వమును కొనసాగించెను. అతడు చంపబడిన తరువాత అతల్యా సింహాసనము నాక్రమించుకొని దక్షిణ దేశమగు యూదాకు యెజెబెలాయెను. సింహాసనము నకు వారసులైన వారందరినీ తన మనుమలను కూడ చంపించి ఆమె తన యేలుబడి నారంభించెను. బయలు దేవతను యూదా దేశపు 'దేవుడు'గా చేయుటకు ఆవిష్కరించెను.

యెహోషాపాతు అహాబుతో వియ్యమందుకొని నందువలన రాజరికము చేయు అతని కుమారుడు మిగతా కుమారులందరికిని చంపించెను. అతని కోడలు హత్యగావించబడెను, అతని మనుమలు మునిమనుమలు హత్యనొందిరి. అతని కుమారుడు, మనమడు కూడ ఎంత అవినీతి పరులంటే దేవుని ఉగ్రతయే వారిని నాశనం చేసెను. పదిహేను సంవత్సరముల మట్టుకు యూదా దేశము తన కుమారుని వలన, మనవడి వలన, కోడలి వలన ఘోర శ్రమల నొందెను. మానవుడు పాపముతో బాంధవ్యము నందు కొన్నప్పుడు సంభవించు పర్యవసానము లిట్లుండును. అవి తప్పించుకోలేనివి !!

- ఫ్రాంక్ చెస్సర్

'సత్యవాణి' అను మా రేడియో కార్యక్రమమును ప్రతి ఆది, సోమ, మంగళ, గురు వారాల్లో మధ్యాహ్నం 2-00 గం॥లకు రేడియో శ్రీలంక ద్వారా వినండి !

సంక్షిప్తప్రసంగము :

# నీవు ఎంచుకొన వలసి వస్తే

(If you should have a choice)

(ప్రకటన 3:1-3)

**పరిచయం :**

1. మనందరం మరణించవలసినదే. మరణాన్ని ఆపగలవాడెవడును లేడు (ప్రసంగి 8:8; 2 కొరింథీ 5:22).

2. భౌతిక మరణం సమస్తానికి సమాప్తి పలుకుతాది (హెబ్రీ 9:27).

3. పై లేఖన భాగం ఆత్మీయ మరణాన్ని గూర్చి చెబుతున్నది. దానిపై మనకు కొంత మట్టుకు కంట్రోల్ వున్నది.

**చర్చ :**

***ఎ) ఆత్మీయ మరణం అనగా యేమిటి?*** *(ఎఫెసీ 2:1-5).*

1. శారీరక ఆశలతోకూడిన జీవన విధానం (రోమా 8:6, 13).

2. తండ్రి యొక్క ప్రేమ నుండి వేరు పడిపోవుట (లూకా 15:32).

3. పాప భోగములతో నిండిన జీవితం (1 తిమో 5:6).

***బి) ఆత్మీయ మరణానికి కొన్ని కారణములు:***

*నీకొక ఛాన్సు వుంటే దిగువ కారణాల్లో దేన్ని ఎంచుకొంటావు?*

**1. ఆకలి వలన మరణం**

ఎ) కొందరు సత్యాగ్రహం చేసి తమ్మును తాము చంపుకొంటారు.

బి) కొందరు కరువుకాటకముల వలన తినడానికి తిండిలేక ఆకలితో చస్తారు.

సి) కొందరు క్రైస్తవులు ఆత్మీయా కలితో మరణిస్తారు. (మత్తయి 4:4).

డి) దేవుని వాక్యమే క్రైస్తవుని ఆత్మీయా హారము (1 పేతురు 2:2; యోబు 23:12; యెషయా 55:2).

ఇ) దేవుని వాక్యమును బట్టి పోషింప బడక పోవుట వలన ఆత్మీయ కరువు సంభవించును; బలహీనుడై మరణించును.

ఎఫ్) ఈ రీతిగా నీవు మరణించ గోర్తావా?

**2. కేన్సర్ వలన మరణం**

ఎ) పాపము కేన్సర్‌వలె వ్యాపించును

(యాకోబు 1:12-15; 5:20; 1 కొరింధీ 5:6-8).

బి) పాపము నిన్నంతా ఆవరించు కొననిచ్చి తద్వారా కలుగు ఆత్మీయ కేన్సర్‌తో మరణించ నిశ్చయించు కొందువా? ఆరీతిగా కేన్సరు రోగిగా నుండ గోరుదువా? (2 పేతురు 2:20-22).

**3. గుండె ఆగిపోవుట వలన మరణం:**

ఎ) యిది ఆత్మీయ విషయాలను గూర్చిన అవగాహన, ఆసక్తిలేమి వలన సంభవించును (రోమా 2:4-5; మత్తయి 13:14-15; అపొ.కా. 28:27).

బి) ఆత్మీయ హృద్రోగమునకు దారి తీయు కొన్నికారణాలు (రోమా 1:28-32).

**4. ఏక్సిడెంటు వలన మరణం :**

ఎ) ఊహించని అడ్డు బండలు (రోమా 14:13).

బి) ప్రేమ లేమి (1 యోహాను 2:10).

సి) అపార్ధము చేసికొనబడిన స్వేచ్ఛ (1 కొరింధీ 8:9).

డి) నీవీరీతిగ మరణించ నవుసరం లేదు (ఫిలిప్పీ 1:27; 4:1; 1 కొరింధీ 16:13; 15:58)?

**5. ఆత్మహత్యవలన మరణం :**

ఎ) క్రీస్తును బుద్ధిపూర్వకముగా విసర్జించి, ఆత్మీయ జీవితాన్ని నాశనం చేసి కొనుట వలన సంభవించును (ప్రసంగి 7:17; రోమా 1:27; హెబ్రీ 10:27).

బి) విశ్వాస భ్రష్టుడైనవాడు ఆత్మీయంగా తన్నుతాను హత్యగావించు కొనిన వాడే.

**ముగింపు :** 1. ఆత్మీయ లోకంలో నీ మరణంపై నీకు అధికారమున్నది. పైన చెప్పబడిన రీతిగా నీవు మరణించనక్కర లేదు.

2. ఆత్మీయ మరణం యొక్క ఫలితం : 2థెస్స 1:7-9; ప్రకటన 2:11; 20:14-15).

✍ - **జార్జ్ అక్కాబ**

---

గమనిక : సత్యవాక్కు కావలసినవారు సంవత్సరమునకు 50/- రూ॥లు చందా విధిగా పంపించవలయును.

SATYA VANI, P.O. BOX-80, KAKINADA - 533 001.

## సంక్షిప్త వార్తలు

2004 జూలై 9వ తేదీ శుక్రవారం తూర్పుగోదావరి జిల్లా రాపర్తిలో ప్రాంతీయ సువార్తికుల సదస్సు జరిగెను. గొల్లప్రోలు, పిఠాపురం మండలముల నుండి పలువురు సువార్తికులు హాజరైరి. ఆ సదస్సులో సువార్తికుల నుద్దేశించి సోదరులు జాషువా గూటం గారు వాక్యపరిచర్య చేసిరి. హాజరైన వారందరు గొప్ప ఆత్మీయ సహవాసములోను, తదుపరి జరిగిన విందులోను పాలుపొందిరి. సువార్తికుల సదస్సు అనంతరం సోదరి కబితా గూటం గారు స్త్రీలకు ప్రత్యేక కూడిక నిర్వహించిరి. ఆమె కూడ చక్కని వాక్యపరిచర్య చేసి స్త్రీలను తగు రీతిగా ప్రోత్సహించిరి. రాపర్తిలో సోదరులు బండి మోషేగారు క్రీస్తు సంఘ సువార్తికునిగా పనిచేయు చున్నారు.

2004 జూలై 14వ తేదీ బుధవారం రాత్రి జి. మేడపాడులో జరిగిన సువార్త కూటమునకు జాషువాగారు హాజరై వాక్యపరిచర్య చేసిరి. హాజరైన వారందరు హైందవులలో నుండి క్రైస్తవులైన వారే. జాషువాగారు చక్కటి వాక్యము నందింపగా అందరు సంతోషించిరి. దేవుని స్తుతించిరి. జి.మేడపాడులో సోదరులు చాపల ఆనందరావ్ గారు చాల కాలమునుండి సువార్త చాటుచున్నారు.

2004 జూలై 18వ తేదీ ఆదివారం కోటిపల్లి కోటలో యున్న క్రీస్తు సంఘారాధనలో జాషువాగారు సతీసమేతముగా పాల్గొనిరి. వాక్యపరిచర్య చేసిరి. క్రైస్తవులు పౌలు వలె వెనుక నున్నవి మరచి నిత్య బహుమానము కొరకు వేగిర పడుచు ముందుకే పరుగెత్తి వెళ్లాలని హెచ్చరించిరి. కోటిపల్లి కోటలో యున్న సంఘము పాటించిన క్రమ శిక్షణను గూర్చి వారిని అభినందించిరి. విశ్వాసముతో కూడిన వారి పనిని, ప్రేమతో కూడిన వారి పరిచర్యను బట్టి అభినందించిరి. కోటిపల్లి కోటలో సోదరులు యం.ఆల్‌ఫ్రెడ్ గారు బహుకాలము శ్రమించి, సంఘము ఆత్మీయముగా అభివృద్ధి జెందుటలో తోడ్పడిరి. కోటిపల్లి కోటలో సోదరులు యస్.సామ్యూల్ రాజుగారు మాదిరి కరమైన పరిచర్య చేయుచు సంఘమును ఆత్మీయముగా నడుపుచున్నారు.

జూలై 21వ తేదీ జగ్గంపేట మండలం బలభద్రపురంలో జరిగిన సువార్త కూటములో జాషువాగారు వాక్యపరిచర్య చేసిరి. క్రీస్తును గూర్చి ఆయన సంఘమును

గూర్చి బోధించగా, వినిన వారందరు సత్యము ననుసరించుటకు నిశ్చయించుకొనిరి. బలభద్రపురంలో సోదరులు బంగారు జోసెఫ్‌గారు వాక్యపరిచర్య చేయుచున్నారు.

జూలై 28వ తేదీ బుధవారం పశ్చిమగోదావరి జిల్లా పెదగరువులోను, తూర్పుగోదావరి జిల్లా వానపల్లిలోను నిర్మించబడిన క్రీస్తు సంఘ ఆలయములను సోదరులు హర్షల్ బియర్డెన్ గారు రిబ్బను కత్తిరించి ప్రతిష్ట చేసిరి. ఆ సందర్భముగా 6గురు క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిరి. పెదగురువులో సోదరులు గోసాల సూర్యప్రకాశరావు గారును, వానపల్లిలో సోదరులు కె. అబ్రహాముగారును వాక్యపరిచర్య చేయుచున్నారు.

సెప్టెంబరు 21, 22, 23 తేదీలలో కాకినాడలో జరుగబోవు బైబిలు లెక్చర్‌షిప్‌కు అందరు ఆహ్వానితులే. ఆ కూటములకు హాజరవుటకు మీరు ఇప్పటి నుండియే సిద్ధపడండి. ఆత్మీయ మేలులు పొందండి. ప్రార్థించండి, పాల్గొనండి.

❄ ❄ ❄ ❄

RNI Regd. No. 69973/98
Postal Regd. No. VM/KD/02

From:

**SATYA VAKKU**
**P.O. Box 80,**
**Kakinada - 533 001**

To

Edited & published by Joshua Gootam Printed by him at Satya Vani Publications, Sambhamurthy St. Kakinada-533 004.